క్లుప్తంగా

రేపు ఉచిత వైద్య శిబిరం

యాలాల: మండల పరిధిలోనలి రాస్నం గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ కావలి సురేఖ శుక్రవారం ఓ ప్రకటనతో తెలిపారు. నగరంలోని ఇమేజ్ ఆస్పత్రి వారు ఈ మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. గుండె, ఎముకలు, సాధారణ రోగాల పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గ్రామంలోని రైతు వేదిక వద్ద ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు.

మెనూ తప్పక పాటించండి

ఎంపీడీఓ నాగవేణి



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ నాగవేణి

కుల్కచర్ల: విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో మెనూ తప్పక పాటించాలని ఇవ్వొద్దని ఎంపీడీఓ నాగవేణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంగడిబజార్, ప్యాటగడ్డ కాలనీలలోని ప్రాథమిక పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలలలో చేపట్టిన మన ఊరు–మన బడి పనులు, నర్సరీ నిర్వాహణ నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సామ్యారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల ఉన్నతికి ప్రభుత్వం కృషి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ముదిరాజ్ సంఘం నేతలు

కుల్కచర్ల: సబ్బండ వర్గాల ఉన్నతికి సీఎం కేసీఆర్ కృషిచేస్తున్నారని రైతు బంధు మండల అధ్యక్షుడు రాజు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పీరంపల్లి, ముజాహిద్‌పూర్, రాంరెడ్డిపల్లి గ్రామాల్లో ముదిరాజ్ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులవృత్తులకు, సబ్బండ వర్గాల ప్రజల ఎదుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు చంద్రలింగం, నాయకులు ఆంజనేయులు, సాయన్న, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'ప్రధాని దిష్టి బొమ్మ దహనం చట్ట విరుద్ధం'



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

తాండూరు టౌన్: అత్యున్నత స్థానంలో ఉన్న ప్రధాని మోదీ దిష్టి బొమ్మను దహనం చేయడం చట్ట విరుద్ధమని ఇందుకు బీఆర్‌ఎస్ నేతలపై కేసులు నమోదు చేయాలని బీజేపీ తాండూరు నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో మోదీ దిష్టిబొమ్మ దహనం చేశారు. దీంతో బీజేపీ నాయకులు గతంలో సీఎం, మంత్రుల దిష్టిబొమ్మలు దహనం చేసిన వారిపై కేసులు నమోదు చేసినట్లుగానే బీఆర్‌ఎస్ నాయకులపై కేసులు పెట్టాలని కోరారు. ఈ ఫిర్యాదులో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి , జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ రాజుగౌడ్, పట్టణ అధ్యక్షుడు నయీం, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దీప తదితరులపై కేసు నమోదు చేయాలని కోరారు.

పేదలకు అండగా కాంగ్రెస్

డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి



ఆర్థికసాయం అందజేస్తున్న నేతలు

కుల్కచర్ల: పేదలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన ఫాతిమా అనారోగ్య సమస్యతో మృతిచెందగా విషయాన్ని తెలుసుకున్న డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి స్థానిక నేతలతో రూ.5వేల రూపాయలను అందించారు. కార్యక్రమంలో జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి మోత్కూరి వెంకటేష్, స్థానిక నేతలు జావేద్, అంజి తదితరులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలి

- జిల్లా వ్యాప్తంగా నిరసన వెల్లువ
- రోడ్లపై బీఆర్‌ఎస్ నేతల వంటా వార్పు



దోమ: ప్రధానమంత్రి దిష్టి బొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

కొడంగల్/బొంరాస్‌పేట: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన అంబేడ్కర్ చౌరస్తాలో కట్టెల పొయ్యిపై టీ చేసి నిరసన వ్యక్తం చేశారు. కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట నుంచి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమీబాయి, వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, నరేశ్‌గౌడ్, ఎంపీటీసీ సభ్యుడు శ్రావణ్‌కుమార్‌గౌడ్, టీటీ రాములునాయక్, మహేందర్, యాదగిరి, బాలప్ప వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

సామాన్యుడి నడ్డి విరుస్తోంది..

పెద్దేముల్/తాండూరు రూరల్: వంట గ్యాస్ ధరలు పెంచి కేంద్ర ప్రభుత్వం సామాన్యుడి నడ్డి విరుస్తుందని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామంలో రోడ్డుపై వంటా వార్పు చేశారు. ప్రధాని మోదీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సహకార సంఘం చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్‌చారి, రుక్మాపూర్ సీనియర్ నాయకుడు రమేశ్‌కుమార్, ప్రవీణ్‌పటేల్, సర్పంచ్‌లు వీణ, రాజప్ప, నరేందర్‌రెడ్డి, మదన్‌మోహన్, ఎంపీటీసీ నరేందర్‌రెడ్డి, శివకుమార్ పాల్గొన్నారు.

ప్రజలపై భారం

కుల్కచర్ల: గ్యాస్ సిలిండర్‌లపై కేంద్రం రేట్లు పెంచడంపై మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు శుక్రవారం కుల్కచర్ల, చౌడాపూర్ మండల కేంద్రాల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, జెడ్పీటీసీ సభ్యుడు రాందాస్ నాయక్‌లు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతోందన్నారు.

పేదలపై అక్కసు

యాలాల: పేద, మధ్య తరగతి ప్రజల పట్ల కేంద్ర ప్రభుత్వం అక్కసు చూపుతోందని ఎంపీపీ బాలేశ్వర్‌గుప్తా అన్నారు. గ్యాస్ ధర పెంపుకు నిరసనగా బీఆర్‌ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు యాలాల మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధరలు తగ్గించే వరకు పోరాటం

పరిగి: పెంచిన గ్యాస్ ధరలు తగ్గించేవరకు పోరాటం చేస్తామని మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, ఎంపీపీ అరవింద్‌రావు హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు పరిగి బస్టాండ్ ఎదుట కట్టెల పొయ్యిపై వంట చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

అంబేడ్కర్ చౌక్‌లో..

బషీరాబాద్: పెరిగిన గ్యాస్ ధరలను నిరసిస్తూ మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ శ్రేణులు శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. పార్టీ మండల అధ్యక్షుడు రామునాయక్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చౌక్‌లో ఆందోళన చేపట్టారు. పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామ్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

సామాన్యులకు శాపం

మోమిన్‌పేట: పెంచిన గ్యాస్ ధరలు సామాన్యులకు శాపంగా మారిందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్ ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రం పాత బస్టాండ్ వద్ద వంట గ్యాస్ ధర పెంపునకు నిరసనగా బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శ్రీకాంత్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు హరిశంకర్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పెంచిన ధరలు తగ్గించాలి

మర్పల్లి: కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి డిమాండ్ చేశాడు. శుక్రవారం మండల కేంద్రంలో జెడ్పీటీసీ మధూకర్‌తో కలిసి ఆయన ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు కట్టెల మోపు ఎత్తుకుని ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం దిష్టి బొమ్మను దహనం చేశారు. వైస్ ఎంపీపీ మోహన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచన్న, ఉపాధ్యక్షులు అశోక్, రమేష్‌మిత్ర, మండల యూత్ ప్రెసిడెంట్ మధూకర్, వైస్ ప్రెసిడెంట్ జైహింద్‌రెడ్డి, సహకార సంఘం డైరెక్టర్ యాదయ్య, మార్కెట్ డైరెక్టర్ గౌస్, సర్పంచ్‌లు శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, శేఖర్, ఎంపీటీసీలు సంగీత, రవి ఉన్నారు.

బీజేపీ గుణపాఠం తప్పదు

పూడూరు: నిత్యావసర ధరలు పెంచుతున్న బీజేపీ వచ్చే ఎన్నికల్లలో గుణపాఠం తప్పదని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మైపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మన్నెగూడ చౌరస్తాలో పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో పూడూరు ఎంపీపీ మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజారుద్దీన్, సర్పంచ్ వినోద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలపై భారం మోపొద్దు

అనంతగిరి: పెరిగిన గ్యాస్ ధరలతో పేదలపై భారం మోపొద్దని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు వడ్లనందు అన్నారు. ఈ మేరకు ఆయన వికారాబాద్‌లో నిరసన కార్యక్రమంలో చేపట్టి అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కోట్‌పల్లి ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు హన్మంత్‌రెడ్డి, రమేశ్‌కుమార్, రాంచంద్రారెడ్డి, అంజయ్య, బందెల్లి, పరమేశ్ పాల్గొన్నారు.

గ్యాస్ ధరల పెంపుపై నిరసన

బంట్వారం: కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరల పెంపుపై బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం కోట్‌పల్లి మండల కేంద్రంలో నిరసన తెలిపారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

ఆందోళన ఉధృతం చేస్తాం

దోమ: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని వైస్ ఎంపీపీ మల్లేశం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నేతలతో కలసి పెంచిన గ్యాస్, పెంట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలంటూ ధర్నా నిర్వహించి ప్రధాని మోదీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ రాజిరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు ఖాజాపాష, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు లక్ష్మయ్య ముదిరాజ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గోపాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ధరలు తగ్గించాలి

ధారూరు: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ధారూరు మండల కేంద్రంలో తాండూర్–వికారాబాద్ ప్రధాన రోడ్డుపై బీఆర్‌ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాజునాయక్, తదితరులు పాల్గొన్నారు.

పేదలతో చెలగాటం: ఎమ్మెల్యే ఆనంద్

అనంతగిరి: కేంద్ర ప్రభుత్వం పేదల జీవితాలతో చెలగాటమాడుతోందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. ఈమేరకు శుక్రవారం వికారాబాద్‌లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో పెరిగిన వంట గ్యాస్ ధరలను నిరసిస్తూ గ్యాస్ బండలతో నిరసన తెలుపుతూ, కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు రాంరెడ్డి, వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ధారూర్ మండల అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి లక్ష్మీకాంత్‌రెడ్డి, వేణుగోపాల్, దీపక్, సుభాన్ పాల్గొన్నారు.

పోటాపోటీగా నిరసనలు

తాండూరు: గ్యాస్ సిలిండర్ ధరలను పెంచుతూ కేంద్రం తీసుకొన్న నిర్ణయానికి బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిలు వేర్వేరుగా కేంద్ర ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో కట్టెల పొయ్యిపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. పాత తాండూరులోని అంబేడ్కర్ పార్క్ వద్ద ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు.



కుల్కచర్ల: చౌడాపూర్ చౌరస్తాలో..



యాలాల: కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు



మోమిన్‌పేట: ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మర్పల్లి: కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

వేసవిలో పదోన్నతుల ప్రక్రియ పూర్తి



ప్రచారం చేస్తున్న పీఆర్టీయూ నాయకులు

పీఆర్టీయూ టీఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి

యాలాల: వేసవి సెలవుల్లో బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తవుతుందని పీఆర్టీయూ టీఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం వారు పీఆర్టీయూ సంఘం బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి తరఫున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించే సత్తా కలిగిన ఏకైక సంఘం పీఆర్టీయూ అన్నారు. పండిత్, పీఈటీల సమస్యలు పరిష్కరించి, బదిలీ, ప్రమోషన్ల షెడ్యూల్‌లోనే పదోన్నతులు కల్పిస్తామన్నారు. జీఓ 317 ద్వారా ఇబ్బంది కలిగిన ఉపాధ్యాయులకు దశల వారీగా వారి జిల్లాలకు పంపిస్తామని.. ఇందుకు రాష్ట్ర సంఘం కార్యాచరణ రూపొందిస్తుందన్నారు.అంతకుముందు టీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ కోకట్, బీసీ గురుకుల పాఠశాల, పగిడియాల, రాస్నం, కేజీబీవీ యాలాలలో ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. మార్చి 11న నిర్వహించే ఎన్నికల్లో 11వ వరుస సంఖ్యలో ఉన్న గుర్రం చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీధర్‌రెడ్డి, యాదయ్యగౌడ్, పరమేశ్, రమేశ్, షేక్ అహ్మద్, మహమూద్, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ అరుణ, శ్రీదేవి, కేజీబీవీ ఎస్‌ఓ కృష్ణవేణి, హెచ్‌ఎంలు పార్వతీదేవి, మహిపాల్‌రెడ్డి, వీరేశం తదితరులు ఉన్నారు.

ఘనంగా నవగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

యాలాల: మండల పరిధిలోని బాగాయిపల్లిలోని శివాలయంలో నవగ్రహ, ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మూడు రోజులుగా నిర్వహించిన ప్రత్యేక పూజల అనంతరం ఈ ప్రతిష్ఠాపన నిర్వహించారు. సాయంత్రం ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆలయాభివృద్ధికి నిరంతరం సహకరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలేశ్వర్‌గుప్తా, ఏఎంసీ చైర్మన్ విఠల్ నాయక్, డైరెక్టర్లు అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు రాములు, గ్రామస్తులు శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

అంగన్‌వాడీల చలో కలెక్టరేట్



చలో కలెక్టరేట్ కార్యక్రమానికి వెళ్తున్న అంగన్‌వాడీలు

చేవెళ్ల: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో చేవెళ్ల నుంచి కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో అంగన్‌వాడీలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీలు ఏళ్ల తరబడిగా పనిచేస్తున్నా వారి కనీస సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. కనీస వేతనం, ఉద్యోగ భద్రత, బీమా సౌకర్యం, పెన్షన్, ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, యూనియన్ జిల్లా కోశాధికారి లక్ష్మీ, నాయకులు స్వప్న, అనిత తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీల్లోనూ ప్రజావాణి

కమిషనర్ శరత్‌చంద్ర

వికారాబాద్ అర్బన్: మున్సిపాలిటీల్లోని సమస్యల పరిష్కారానికి ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని మున్సిపల్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఫిర్యాదులు స్వీకరిస్తామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మొక్కలను సంరక్షించండి

హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించేందుకు క్రమం తప్పకుండా నీరు పోయాలని కమిషనర్ శరత్‌చంద్ర కార్మికులకు సూచించారు. శుక్రవారం హైదరాబాద్ రోడ్డు, కలెక్టర్ కార్యాలయం రోడ్డులో నాటిన అవెన్యూ ప్లాంటేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతీ మొక్కను సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

రేపు ప్రతిభా కళాశాలలో ప్రవేశ పరీక్ష

షాద్‌నగర్ రూరల్: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాల(సీఓఈ)లో ప్రవేశానికి ఈ నెల 5న పరీక్ష నిర్వహించనున్నట్లు కమ్మదనం గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ విద్యుల్లత శుక్రవారం తెలిపారు. ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న విద్యార్థినులు 2023–24 విద్యా సంవత్సరంలో ప్రతిభా కళాశాల (సీఓఈ)లో ప్రవేశానికి ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9గంటల కమ్మదనం గురుకుల కళాశాల పరీక్ష ఉంటుందన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థినులు హాల్ టికెట్, పెన్సిల్, బ్లూ, బ్లాక్ బాల్ పాయింట్ పెన్, బోన ఫైడ్, ఆధార్ కార్డు, పరీక్ష ప్యాడ్, మాస్క్ తెచ్చుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రానికి వచ్చేవారు షాద్‌నగర్ బస్టాండ్ నుంచి కమ్మదనం బైపాస్ మీదుగా బస్సు, ఆటోల్లో సిల్క్ ఫాం పక్కన ఉన్న కమ్మదనం గురుకుల కళాశాలకు చేరుకోవచ్చని సూచించారు.

విద్యార్థులను కొట్టడం సరికాదు

బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి

కొందుర్గు: విద్యార్థులను చితకబాదిన ఉపాధ్యాయుడిని వెంటనే అరెస్టు చేయాలని బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం చౌదరిగూడ గురుకుల పాఠశాలను బీజేపీ నాయకులు సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. పాఠశాలలో పనిచేస్తున్న రాజేశ్వర్ అనే ఉపాధ్యాయుడు చదువు పేరుతో తమను కొడుతున్నట్లు వాపోయారు. ఓ విద్యార్థి ఉపాధ్యాయుడు కొట్టిన దెబ్బలను చూపించారు. విష్ణువర్ధన్ రెడ్డి స్పందించి పిల్లలను కొట్టే హక్కు ఉపాధ్యాయులకు లేదన్నారు. ఆయనపై చర్య తీసుకోవాలని ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శ్రీశైలాన్ని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు, శ్రీనివాసు, మల్లేష్, రాజు, భీమయ్య, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

రూ.15 లక్షల నిధులతో సీసీ రోడ్లు



పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ తదితరులు

మోమిన్‌పేట: రూ.15లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో ఇజ్రాచిట్టంపల్లి గ్రామంలో సీసీ రోడ్లు వేస్తున్నట్లు సర్పంచ్ కాశీరాం తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సహకారంతో గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులను చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్‌అల్లిర్ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, ఉప సర్పంచ్ సీతారాం, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి

తాండూరు రూరల్: గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని సర్పంచ్ జుట్టూరు చిన్న రామమ్మ అన్నారు. జెడ్పీ నిధులు రూ.10లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను శుక్రవారం సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, జెడఈప చైర్‌పర్సన్ సునితారెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు.

ప్రజా భాగస్వామ్యమే ప్రధానం

పూడూరు: గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యమే ప్రధానమి సర్పంచ్ సంధ్యాభాస్కర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సోమన్‌గుర్తి గ్రామంలో రూ.10లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లేశ్, వార్డు సభ్యులు రాములు, మాజీద్, రాములు, పంచాయతీ కార్యదర్శి అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివితే ఉత్తమ ఫలితాలు



విద్యార్థులకు అభ్యసన దీపికలు అందజేసిన ఎంఈఓ హరిశ్చందర్

మండల విద్యాధికారి హరిశ్చందర్

దోమ: పట్టుదలతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని ఎంఈఓ హరిశ్చందర్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్, ఐనాపూర్ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. పదోతరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠాలు శ్రద్ధగా వింటూ మెరుగైన ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు తీసుకుని మంచి జీపీఏ సాధించేలా సాధించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పాఠశాలలో 5 నుంచి 10వ తరగతి ఎస్సీ విద్యార్థులకు ఉపకారవేతనాలకు సంబంధించిన దరఖాస్తులను సాయంత్రంలోగా మీ సేవలో ఆన్‌లైన్ చేయించాలన్నారు. అనంతరం విద్యార్థులకు అభ్యసన దీపికలను అందజేశారు. పాఠశాలలో జరుగుతున్న మన ఊరు మనబడి పనులను పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఆందోళన సరికాదు

బీజేపీ నాయకుడు నాగయ్య



సిరిపురంలో బీజేపీ విజయోత్సవాలు

మర్పల్లి: కేంద్ర ప్రభుత్వ నిధులను సీఎం కేసీఆర్ దారిమళ్లిస్తూ.. దాన్ని కప్పిపుచ్చుకునేందుకు వంట గ్యాస్ ధరలు పెంచారని ఆందదోళన చేయడం సరికాదని బీజేపీ మండల నాయకుడు సీబీ నాగయ్య అన్నారు. రాష్ట్రంలో బస్‌చార్జీలు, నిత్యావసర ధరలు పెంచి సామాన్యులను ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు.

విజయోత్సవాలు

ఈశాన్య రాష్ట్రాల్లో శాసన సభ ఫలితాల్లో బీజేపీ విజయం సాధించడంతో మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో శుక్రవారం ఆ పార్టీ నాయకులు విజయోత్సవాలు చేశారు. కేక్ కట్ చేసి టపాసులు కాల్చారు. ఈ విజయోత్సవాల్లో లక్ష్మారెడ్డి, కృష్ణ, పరమయ్య, కాంతు, అంజయ్య, దత్తు తదితరులు ఉన్నారు.